క్లుప్తంగా

రమకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని ఫార్మ స్యూటికల్ సైన్సెస్ కళాశాల లోని పరిశోధకురాలు ఎం.రమకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. స్టడీస్ ఆన్ న్యూరోప్రొటెక్టివ్ ఎఫెక్ట్ ఆఫ్ సమ్ ఇండియన్ మెడిసినల్ ప్లాంట్స్ ఇన్ యనిమల్ మోడల్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి రమకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ రాజేందర్ తెలిపారు. ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ నర్సింహారెడ్డి పర్యవేక్షణలో రమ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు. హనుమకొండలోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో రమ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

వెనిశెట్టి రవికుమార్‌కు ఇన్నోవేటివ్ అవార్డు



హన్మకొండ: ఇన్నోవేటివ్ టీచర్ అవార్డును హనుమకొండ పలివేల్పుల ప్రాథమిక ఉపాధ్యాయుడు వెనిశెట్టి రవికుమార్ అందుకున్నారు. సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇన్నోవేటివ్ టీచర్ రాష్ట్రస్థాయి అవార్డుల ప్రదానోత్సవం సోమవారం జరిగింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిటైర్డ్ కమాండర్, డీఆర్‌డీఓ జాయింట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆంథోని అనిష్, జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డైరెక్టర్ సురేష్ చేతుల మీదుగా అవార్డును రవికుమార్ అందుకున్నారు. విద్యార్థులకు సృజనాత్మక అంశాలను బోధిస్తున్నందుకు రవికుమార్‌ను రాష్ట్రస్థాయి పురస్కారానికి జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఎంపిక చేసింది.

గుమస్తాలకు దసరా బోనస్ ఇవ్వాలి

వరంగల్ చౌరస్తా: వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న గుమస్తాలకు దసరా బోనస్ ఇవ్వాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. వరంగల్ చౌరస్తాలో ఆల్ షాప్ గుమాస్తాల సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ వరంగల్‌లో వివిధ షాపుల్లో పనిచేస్తున్న గుమాస్తాలకు కొంతమంది యజమానులు సానుకూలంగా స్పందిస్తూ బోనస్ ఇస్తామని కార్మికులకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రోజుకు 10 నుంచి 12 గంటల వరకు కార్మికులతో కొంతమంది వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో నాయకులు రమేష్, నరేందర్, శ్రీనివాస్, కుమారస్వామి, సంతోష్, రమ, సుజాత, వాణి, పుష్ప, పద్మ, సరిత, అనిత, సాంబశివ, తదితరులు పాల్గొన్నారు.

8న బాలగోపాల్ స్మారకోపన్యాసం

కేయూ క్యాంపస్: మానవ హక్కుల నేత దివంగత డాక్టర్ కె.బాలగోపాల్ 15వ స్మారకోపన్యాసం అక్టోబర్ 8న ఉదయం 11 గంటలకు కాకతీయ యూనివర్సిటీలోని సెనెట్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం తెలిపారు. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు పాల్గొని కాన్‌స్టిట్యూషనల్ ఆఫ్ క్రిమినల్ జస్టిస్ అనే అంశంపై ప్రసంగించనున్నారని పేర్కొన్నారు.

కార్యాలయ నిర్మాణానికి విరాళం

న్యూశాయంపేట: పైడిపల్లి గ్రామంలో పీఏసీఎస్ పాత కార్యాలయం స్థానంలో నిర్మించతలపెట్టిన నూతన భవన నిర్మాణానికి తన 5ఏళ్ల గౌరవ వేతనం రూ.5 లక్షలను విరాళంగా అందజేస్తున్నట్లు వరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ ప్రకటించారు. ఆరెపల్లి ఎరువుల గోదాంలో సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గం గడువు పొడిగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సంఘం ఆదాయ - వ్యయాలు ఆమోదించారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కొరకు రైతు వేదిక వద్ద గల ప్రభుత్వ భూమి కేటాయించేందుకు స్థానిక శాసన సభ్యులు సహకారం కోరుతూ తీర్మానం చేశారు. సమావేశంలో డైరెక్టర్లు జన్ను స్వామిదాస్, జన్ను ఉల్లాస, పులిచేరు సారంగపాని, కాడబోయిన భిక్షపతి, ఎల్లమ్మశెట్టి వంశీ, జూలూరి శ్రీనివాస్, దామోదర్, వ్యవసాయ అధికారులు రవీందర్ రెడ్డి, వంశీకృష్ణ, క్లర్క్ శ్రీకాంత్, భరత్ పాల్గొన్నారు.

'ఉత్సవాలను నీరుగార్చిన కాంగ్రెస్ నేతలు'

న్యూశాయంపేట: కాశిబుగ్గ పరిసర ప్రాంతవాసులు ఎంతో ఆనందంగా జరుపుకునే దసరా ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నిరుత్సాహ పర్చారని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎరుకుల రఘునరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలు, కుతంత్రాలకు కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి బలి అయిందని తెలిపారు. అనేక ఏళ్లుగా నుంచి జరుగుతున్న దసరా ఉత్సవాలు రాజకీయ ఆధిపత్యం, కాంగ్రెస్ వర్గపోరు వల్ల నీరుగారినట్లు వారు పేర్కొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



మెట్టుగుట్ట వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నగర వ్యాప్తంగా పలుచోట్ల సద్దుల బతుకమ్మ సంబరాలను ఆడపడుచులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో బతుమ్మలను పేర్చి, వాటిని కూడళ్లు, ఆలయ ఆవరణాలు, ఆట స్థలాల్లో ఉంచి, వాటి చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. అనంతరం, చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. బతుకమ్మ వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మహిళలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు సౌకర్యాలు కల్పించారు.

- సాక్షి నెట్‌వర్క్



మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే నాగరాజు



బతుకమ్మ ఆడుతున్న మేయర్ గుండు సుధారాణి



వడ్డేపల్లి ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ సంబరాలు



నాగార్జున హోండా షోరూంలో..



అమెరికా వాషింగ్టన్ డీసీలో బతుకమ్మ సంబరాలు



కాశిబుగ్గ జగన్మాత మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో..















రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లో బతుకమ్మ ఆడుతున్న హనుమకొండ మహిళలు



వడ్డేపల్లి శ్యామల దుర్గాదాస్ కాలనీ పార్కులో..



కాజీపేట దర్గా సమీపంలోని బంధం చెరువు వద్ద



కాజీపేట బంధం చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కాజీపేట ప్రశాంత్‌నగర్ ఫేస్-3లో..



వరంగల్ శివనగర్‌లో..



హనుమకొండ రెడ్డి కాలనీలో..



వరంగల్‌లో మాట్లాడుతున్న గంట రవికుమార్



న్యూశాయంపేటలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



హంటర్ రోడ్డు శ్రీజా అపార్ట్‌మెంట్‌లో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలను చెరువులో వదులుతున్న మున్సిపల్ సిబ్బంది



బతుకమ్మలతో మహిళలు





హనుమకొండ రాంనగర్‌లో..

గుండె వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



కాజీపేటలో అవగాహన కల్పిస్తున్న వైద్యులు



మధును సన్మానిస్తున్న సేవా సంస్థ ప్రతినిధులు

కాజీపేట రూరల్: నేటి ఉరుకుల పరుగుల జీవన విధానంలో ప్రతిఒక్కరూ గుండె సంబంధిత వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని కాజీపేట రైల్వే ఆస్పత్రి ఏసీఎంఎస్ నిరంజన్‌రావు, సీనియర్ డీఎంఓ డాక్టర్ నరేందర్ హిర్వాని, కార్డియాలజిస్ట్ అనిల్‌కుమార్ అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ కాజీపేట పాలి క్లినిక్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 40 ఏళ్లు పైబడిన వారు బీపీ, షుగర్, ఒబేసిటిని అదుపులో ఉంచుకోవాలని సూచించారు. హృద్రోగులు వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేసుకొని మందులు వాడుతూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ మేరకు 40 ఏళ్లు దాటిన వారికి గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రైల్వే డీఎంఓలు డాక్టర్లు యాకూబ్, వినయ్‌కుమార్, హరిబాబు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుడికి సన్మానం

వరంగల్ చౌరస్తా: గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ బ్యాంక్ కాలనీ -2కు చెందిన గుండె వైద్య నిపుణుడు డాక్టర్ కూరపాటి మధును సోమవారం సన్మానించారు. 10 ఏళ్లుగా గుండె వైద్య నిపుణులుగా వైద్య సేవలందిస్తూ ప్రశంసలు అందుకుంటున్న మధును అభినందించారు. కార్యక్రమంలో కాశిబుగ్గ వివేకానంద సేవా సమితి శాశ్వత అధ్యక్షుడు కూరపాటి సుదర్శన్, కార్యదర్శి వంగరి రవి, సభ్యుడు ఆరె రమేష్ పాల్గొన్నారు.

పాపన్న విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న గోపా నాయకులు



బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కాజీపేట అర్బన్: హంటర్ రోడ్డులోని గౌడ హాస్టల్ ఎదుట సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు గోపా, విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపా కోఆర్డినేటర్ తీగల జీవన్‌గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర ప్రపంచంలోనే ప్రత్యేకంగా నిలుస్తుందని, రాబోవు తరాలకు అందించేందుకు ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపా వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుమాండ్ల మధుసూదన్ గౌడ్, కార్పొరేటర్ పోశాల పద్మ, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చిర్ర రాజుగౌడ్, విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు జనగాం శ్రీనివాస్, జూలూరి రంజిత్‌గౌడ్, బండారి జనార్దన్ గౌడ్, అనంతుల రమేష్‌గౌడ్, మార్క రవి, మాచర్ల శరత్, కూనూరి రంజిత్, నరేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

ఖిలా వరంగల్: వరంగల్ 35వ డివిజన్ శివనగర్‌లోని బతుకమ్మ ఆట స్థలంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ తల్లి, పిల్ల విగ్రహాలను మెరుగు అశోక్, ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు కొత్తపెల్లి శ్రీనివాస్, రాజు, గడ్డం రవి, చిన్న పటేల్ పాల్గొన్నారు.


6న మంద కృష్ణకు సన్మానం

కేయూ క్యాంపస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగకు మాదిగ ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులతో గెట్ టుగెదర్‌తో పాటు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాకతీయ యూనివర్సిటీ మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ (ఎంఈఎఫ్) అధ్యక్షుడు డాక్టర్ పాడేటి శ్రీనివాస్ తెలిపారు. అక్టోబర్ 6న మధ్యాహ్నం యూనివర్సిటీలోని బయో టెక్నాలజీ విభాగం సెమినార్ హాల్‌లో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సీ కేటగిరైజేషన్ ఇట్స్ ఇంప్లిమెంటేషన్ అండ్ కరెంట్ ట్రెండ్స్ అనే అంశంపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు యూనివర్సిటీ గెస్టుహౌస్‌లో సోమవారం నిర్వహించిన మాదిగ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ ఉపకులాల వర్గీకరణ సాధించి సమాజంలోని అసమానతలను తొలగించేందుకు నిరంతరం పాటుపడుతున్న మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ రావడం అణగారిన వర్గాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కేయూ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుజాత, ఎమ్మార్పీఎస్ నాయకుడు, పొలిటికల్ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న అమ్మవారు



పద్మాక్షి కాలనీలో సరస్వతి అలంకరణలో..



కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోటలో..



శివనగర్‌లో సరస్వతి అలంకరణలో..



వరంగల్ ఎంజీఎం ఎదురుగా..



శృంగేరి మఠంలో శారదాదేవిని దర్శించుకుని పూజలు చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



కాకతీయ టాకీస్ వద్ద అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు

రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాజీపేట రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్‌లో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత ఆలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్ సీనియర్ డీఈఈ సూర్యనారాయణ, రైల్వే ఎస్ఎస్ఈ వీరన్న, రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఈఎల్ఎస్ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు ఎస్.వెంకటేశ్వర్లు, బి.మాధవరావు, టి.బల్వీందర్ సింగ్, డి.సాంబమూర్తి, కిరణ్‌కుమార్, జి.కుమార్, శశాంక్, భాస్కర్‌రావు, శారద, వర్కింగ్ కమిటీ మెంబర్లు, ఆఫీస్ బేరర్లు, కార్పొరేటర్లు విజయశ్రీరజాలి, జక్కుల రవీందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో చండీహోమం

మడికొండ: మడికొండ వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దేవీమాత మండపం వద్ద సోమవారం చండీహోమం నిర్వహించారు. అర్చకుడు కేసరి మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విగ్రహ దాత పెనుకుల రవీందర్ దంపతులు, దువ్వ శ్రీకాంత్, శ్రీనివాసు, పెనుకుల వివేక, భక్తులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

మడికొండ: మడికొండ చౌరస్తాలో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్‌రెడ్డి సోమవారం దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో పల్లపు అశోక్, పల్లపు రాజ్‌కుమార్, నర్మెటి భిక్షపతి, గోపనబోయిన రాజు, బుర్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు.